ప్రతిపక్షం
www.prathipaksham.in



ఐసీసీ ర్యాంకులలో స్మృతి మంధాన హవా 12

బుధవారం 29.10.2025 Published from: Hyderabad సంపుటి: 18 సంచిక: 218 పేజీలు:12 వెల రూ. 5/-
@prathipaksham prathipaksham tv telugu



“

చిత్ర పరిశ్రమలో కళాకారులు ఎంత కష్టపడి పని చేస్తున్నారో తనకు తెలుసని సీఎం పేర్కొన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న శ్రమ, కష్టం తనకుకు తెలుసని సీఎం చెప్పారు. సమస్యలు తెలుసుకునేందుకే మిత్రుడు దిల్ రాజుకు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించాననని తెలిపారు. ప్రభుత్వానికి సినీ పరిశ్రమకు మధ్య వారధిగా ఉంటారని ఆయనకు బాధ్యతలు అప్పగించామన్నారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను అందిస్తున్నామని అన్నారు. తెలుగు సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లడం వెనుక సినీ కార్మికుల కష్టం ఉందన్నారు. ఈ విజయం వెనక కార్మికుల శ్రమ ఉందని కొనియాడారు.

హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తెస్తా

మీరు ప్రభుత్వానికి అండగా నిలవండి

- ‘తెలంగాణ రైజింగ్ 2047’ లో మీకూ ఓ చాప్టర్
- ఐటీ, ఫార్మాలాగే సినీ పరిశ్రమకు తగు ప్రాధాన్యం
- కార్మికులు, సినీ ప్రముఖుల కష్టమేమిటో తెలుసు
- సినీ కార్మికుల పిల్లల కోసం ఎంతైనా సహకరిస్తాం
- కృష్ణానగర్ లో కార్పోరేట్ స్థాయి పాఠశాల నిర్మాణం
- అసోసియేన్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం
- సినీ కార్మికుల సంక్షేమ నిధికి10 కోట్లు మంజూరు
- టికెట్ ధరలు పెంచాలంటే 20 శాతం సంక్షేమ నిధికి
- ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్ కు స్థలం కేటాయింపు
- సినీ కార్మిక సంఘాల అభినందన సభలో సీఎం రేవంత్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28 : మహానగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలన్నదే తమ కోరిక అని, అందుకోసం నిరంతరం కృషి చేస్తున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ‘తెలంగాణ రైజింగ్ 2047’ ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు. మంగళవారం ఆయన యూసుఫ్ గూడ పోలీస్ గ్రౌండ్ లో తెలంగాణ సినీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడారు. ఐటీ, ఫార్మాలాగే సినీ పరిశ్రమకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. ‘తెలంగాణ రైజింగ్ 2047’ ప్రణాళికలో ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేక చాప్టర్ ఉంటుందని హామీ ఇచ్చారు. పరిశ్రమ ప్రభుత్వానికి అండగా నిలబడితే హాలీవుడ్ ని ఇక్కడికి తీసుకొచ్చే బాధ్యత తనదని సీఎం ప్రకటించారు. తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్ కు తరలించేందుకు ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తీవ్రంగా కృషి చేశారని, అన్న ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు, కృష్ణ లాంటి వాళ్లను సంప్రదించి ప్రోత్సహించారని

..:: మిగతా 2లో

హరీశ్ రావు ఇంట విషాదం

బీఆర్ఎస్ మాజీ మంత్రికి పితృ వియోగం

తండ్రి సత్యనారాయణరావు కన్నుమూత



- నగరంలోనూ, స్వగ్రామంలోనూ విషాదఛాయలు
- బావను కడసారి దర్శించుకున్న మాజీ సీఎం కేసీఆర్
- అక్క, కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ అధినేత ఓదార్పు
- భారీగా నివాళులు అర్పించిన మాజీ మంత్రులు, నేతలు
- సీఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి
- పార్థీవ దేహం వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రుల శ్రద్ధాంజలి
- సాయంత్రం మహా ప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28 : మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణరావు కన్నుమూశారు. మంగళవారం తెల్లవారు జామున ఆయన తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులు, అభిమానులు విషాదంలో మునిగి పోయారు. సత్యనారాయణ రావు సిద్దిపేట ప్రాంతంలో ప్రజలకు దగ్గరైన వ్యక్తిగా గౌరవనీయ స్థానం సంపాదించుకున్నారు. జీవితాంతం సాదాసీదా జీవన విధానాన్ని అనుసరించిన ఆయన మరణం హరీశ్ రావు కుటుంబానికి తీరని లోటుగా మారింది. సత్యనారాయణ స్వగ్రామం సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కొత్తపల్లి. తండ్రి మృతితో హరీశ్ రావు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. హరీశ్ రావు తండ్రి మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత,

..:: మిగతా 2లో



చంద్రన్న, బండి ప్రకాశ్ సరెండర్

- మావోయిస్టు పార్టీకి మరో కుదుపు
- డీజీపీ సమక్షంలో లొంగుబాటు
- సీఎం రేవంత్ సూచనతోనే లొంగిపోయాం
- ఇక ముందూ ప్రజల కోసమే పని చేస్తాం
- మీడియాతో చంద్రన్న, బండి ప్రకాశ్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, కరీంనగర్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28: మావోయిస్టు పార్టీలో అత్యంత కీలక నాయకులుగా ఎదిగిన మరో ఇద్దరు నేతలు మంగళవారం నాడు జనజీవనంలో కలిశారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పార్టీని వీడుతున్నట్లుగా

..:: మిగతా 2లో

తుమ్మిడిహట్టి వద్ద మరో బ్యారేజీ

- దీంతో సుందిల్లకు 80 టీఎంసీలు తరలింపు
- ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయండి
- సుందిల్ల నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి నీరు
- తగిన అంచనాలు రూపొందించండి
- ప్రాజెక్టులవారీగా నివేదికలు తయారు చేయండి
- సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28: తుమ్మిడిహట్టి వద్ద చేపట్టనున్న ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ఉన్నతస్థాయి సమీక్షించారు. నూతనంగా నిర్మించనున్న ప్రాజెక్టు ద్వారా సుందిల్లకు 80 టీఎంసీల నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు,తాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేలా అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. సుందిల్ల డ్యాంను రిపేరు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు ప్రణాళికలు, అంచనాలను రూపొందించాలని అన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎంకు రాసిన లేఖపై విస్తృతంగా చర్చించారు. జలశక్తి మంత్రి ఆ లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. అధికారులకు

..:: మిగతా 2లో

ఎనిమిదో వేతన సంఘానికి ఓకే

- ఆమోద ముద్ర వేసిన కేంద్ర కేబినెట్
- ఉద్యోగుల 10 నెలల నిరీక్షణకు తెర
- కమిషన్ చైర్మన్ గా జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్
- 18 నెలలలో నివేదిక సమర్పణ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : ఎనిమిదవ వేతన సంఘం నివేదికను కేంద్రం మంగళవారం ఆమోదించింది. ఎనిమిదో వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు దీనితో మేలు జరుగనుంది. ఎన్సీజేసీఎం సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా మాట్లాడుతూ ఇది 1 జనవరి 2026 నుంచ అమలులోకి వస్తుందన్నారు ఆలస్యం జరిగితే బకాయిలు కలిపి చెల్లించవచ్చు. వేతన సంఘానికి సుప్రీంకోర్టు

..:: మిగతా 2లో



వేగంగా దూసుకొచ్చిన ‘మొంథా’

- మచిలీపట్నం వద్ద తీరం దాటిన తుఫాన్
- తెలంగాణ పలు జిల్లాలలో తీవ్ర ప్రభావం
- నేడు, రేపు అత్యంత భారీ వర్షా లు కురిసే చాన్స్
- హెచ్చరించిన వాతావరణ శాఖ అధికారులు
- పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టమంటున్న రైతులు
- కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28: ‘మొంథా’ తుఫాన్ కాకినాడ, మచిలీపట్నం మధ్య అంతర్వేది పాలెం సమీపంలో ఆదివారం రాత్రి తీరం దాటింది. రాష్ట్రంలోని పలు జిల్లాలపై

..:: మిగతా 2లో

ఓటరు జాబితా సమగ్ర సవరణకు సిద్ధం

- ఇంటింటికి రానున్న బీఎల్వోలు
- 23 యేండ్ల తర్వాత మరోసారి ప్రత్యేక సవరణ
- అధికారులకు పత్రాలు తప్పక చూపాల్సిందే
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 28: దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఎన్నికల సంఘం కొత్త నిర్ణయం తీసుకుంది. 23 యేండ్ల తర్వాత మరోసారి ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టేందుకు కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లవారీగా సమగ్ర నివేదికలు రూపొందించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి

..:: మిగతా 2లో



డొనాల్డ్ ట్రంప్‌కు షాకిచ్చిన వ్లాదిమిర్ పుతిన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టారని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు.

11



ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల ఆంక్షలపై స్టే

ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం నాడు మధ్యంతర స్టే విధించింది.

11



కొలిక్కి వచ్చిన యాసిడ్ దాడి కేసు

దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర చర్చనీయాంశమైన యాసిడ్ దాడి కేసు ఊహించని మలుపు తిరిగింది. 20 యేండ్ల ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థినిపై జరిగిన దాడి వెనుక అసలు కుట్రదారు ఆ విద్యార్థిని తండ్రేనని పోలీసులు వెల్లడించారు.

11



తొక్కిసలాట కుటుంబాలకు విజయ్ అండ

కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో 41 చనిపోయిన నేపథ్యంలో, ఈ ఘటన జరిగిన నెల రోజుల తర్వాత టీవీకే అధినేత విజయ్ బాధిత కుటుంబాలను కలిశారు.

11